డిప్యూటీ సీఎంను కలిసిన రాధిక వేణు గౌడ్

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జూన్ 01 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ ఎంపీటీసీ భర్త రాధిక వేణు గౌడ్ మరియు సంతోష్ లు కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ సీఎం దామోదర ను కలవడం జరిగింది అయితే ఇట్టి కలయిక లో మహమ్మదాబాద్ బాగోగుల గురించి చర్చించడం మండల ప్రజలు మరియు వివిధ గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చే అన్ని పథకాలు అందించాలని 10 సంవత్సరాల పాలనలో ఎంతో నిరుత్సాహంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ఎల్లప్పుడూ అండగా ఉండాలని దానికి మహమ్మదాబాద్ మండలం తరపున నేను ముందుంటానని గ్రామ యువ నాయకులు వేణు గౌడ్ తెలపడం జరిగింది మహమ్మదాబాద్ మండలంలోని సమస్యలు చాలావరకు ఉండడంతో ఏ పని కూడా త్వరగా కావడం లేదు మండల కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది తక్కువగా ఉండడం ప్రభుత్వ ఆఫీసులకు సరైన భవనాలు లేకపోవడం వాటికి సెక్యూరిటీ కూడా లేకపోవడం మండలంలోని అన్ని కష్టాలను తీరుస్తారని ప్రభుత్వానికి వేణు గౌడ్ సంతోషలు విన్నవించుకోవడం జరిగింది.

నిరుపేద ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సాయం అందజేత

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- రామచంద్రపురం డివిజన్ అశోక్ నగర్ లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మెహమూద్ కూతురు హాజీరా బేగం వివాహానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ తన వంతు ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఎల్లప్పుడూ నిరుపేదలకు ఒక దేవుడిలా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రజా సేవకుడు ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ ఆయన చేస్తున్న సేవలను ప్రజలు కొనియాడారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

జనవహిణి బ్యూరో భానుబాబు :- అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని తిరిగి తెలంగాణ గడ్డపై అడుగుపెట్టిన తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం హైదరాబాద్ తరళివెళ్ళి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు.వేకువజామునే విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షాబొద్దీన్, నాయకులు అందే సురేష్, ఠాకూర్ దిలీప్ సింగ్ పాల్గొన్నారు.

ఆర్.జీ-3 అండ్ ఏ.పి.ఏ ఏరియా ఉత్తమ ఉద్యోగులు

పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగినదని ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు, ఏపీఏ ఏరియా ఇంచార్జీ జీ.ఎం బి.సత్యనారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి 1 నుండి డిప్యూటీ మేనేజర్ డి.రాములు, ఏఎల్ పి నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రఘువంశీ లు ఎంపికయ్యారని వీరిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి 2 నుండి ఎక్స్ ప్లోసివ్ క్యారియర్ ఎన్. అమరేందర్ రెడ్డి, ఏ ఎల్ పి గని నుండి మల్టీ జాబ్ వర్కర్ టి. విజయ్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణమునందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో ఆత్మవంచన పాలన సాగింది.

- కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలన అవినీతి రహిత ప్రభుత్వ పాలన సాగాలి.
- తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు.
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.

జనవహిణి బ్యూరో భానుబాబు :- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలు తోలి,మలిదశ ప్రత్యేక తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన వేలాది మంది విద్యార్థి అమరవీరుల పోరాట ఫలితంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో నిత్యం అత్మవంచనాకు గురైందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.శనివారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో సిపిఐ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేండ్ల పాలనలో ప్రజల మోసపోయారని తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చాకుండా కెసిఆర్ వంచన చేసారని దళితులకు మూడు ఎకరాల భూమి,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి పెర యువతకు మొండి చేయి చూపించారని కెసిఆర్ పాలనతీరుపై నిప్పులు చెరిగారు..కెసిఆర్ అనుకున్న ప్రాజెక్టులనే పూర్తిచేసి కుటుంబం పాలిస్తున్న అప్రాంత అభివృద్ధికి కృషి చేయడంవల్ల మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ వర్గం అభివృద్ధికి నోచుకోలేదని అందుకే ప్రజలు గద్దేదించేసారని కెసిఆర్ పనతీరుపై ధ్వజమెత్తారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను నేరవేర్చడానికి ముందు చూపుతో సాగుతోందని అవినీతి రహిత,ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా పని చేయాలని చాడ వెంకటరెడ్డి సిఎం రేవంత్ రెడ్డి సూచించారు.బిజెపి ప్రభుత్వం తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు నిరుద్యోగులు ప్రజలు సర్వం కోల్పోయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటివల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని చాడ వెంకటరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బోయిని అశోక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి ఎగ్గోజు సుదర్శన్ చారి ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పొదిల కుమారస్వామి,కాల్వల ఎల్లయ్య,పొదిల కనకస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారినికి దక్కిన అరుదైనా గౌరవం
బొమ్మనపల్లి గ్రామ నివాసి గంప సంపత్ కుమార్

జనవాహిణి చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 01 :- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఉద్యమాల పురిటిగడ్డ బొమ్మనపల్లి గ్రామానికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రామంలో నిర్వహిస్తున్న తెలంగాణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన గంప సంపత్ కుమార్ కు ఆహ్వానం అందింది.ఆయన తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.ఆనాటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో గంప సంపత్ కుమార్చురుగ్గా పాల్గొన్నారు.బొమ్మనపల్లి గ్రామంలోని వెయ్యి మంది మహిళలతో హుస్నాబాద్ వరకు పాదయాత్ర, వందరోజుల నిరాహార దీక్షలు, తెలంగాణ ఉద్యమ కళా సహకారానికి అనేక రకాల కార్యక్రమాలకు రూపకల్పన చేసి పాల్గొన్నారు.ఆనాడు చేసిన సేవలు గుర్తుగానే రాష్ట్ర ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించినట్లుగా తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పరిశీలించిన జయం

పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగిరి మండలంలోని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పట్లలను పరిశీలించిన ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

జనవాహిణి ప్రతినిధి :- చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యాలతో మృతి చెందిన దుడ్డెల మల్లికాంబ.జున్నురి శ్రీనివాస్, మ్యాకల మల్లయ్య కుటుంబాలను శనివారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సీపీఐ బలోపేతం కోసం మృతులంతా పనిచేశారని,ఎంతో క్రమశిక్షణతో,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే వారని,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగిన అనేక ప్రజా సమస్యలపై నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని అలాంటి కార్యకర్తలు మృతి చెందడం సీపీఐ కి తీరని లోటని వారి ఆశయాలను,లక్ష్యాలను నెరవేర్చేందుకు నేటి తరం సీపీఐ నాయకత్వం పని చేయాలని, వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారివారి కుటుంబాలకు సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.ఆయా కుటుంబాలను పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని పటేల్,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య, సీపీఐ మాజీ గ్రామ శాఖ కార్యదర్శి తమ్మిశెట్టి రవీందర్,మాజీ ఉపసర్పంచ్ తమ్మిశెట్టి ప్రవీణ్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విలాసాగరం అంజయ్య తదితరులు ఉన్నారు.

పెరెడ్ గ్రౌండ్ లో జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు



జనవహిణి బ్యూరో భానుబాబు :- పెరెడ్ గ్రౌండ్ లో జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య ,ఇతర ముఖ్య నేతలు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నప్పటికి ప్రజాస్వామికంగా ప్రజలు కోరుకున్న తెలంగాణ జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం.తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రతి పౌరుడు ,కుల సంఘాల జేఏసి , తెలంగాణ సమాజం ఆర్టీసి , సింగరేణి,జర్నలిస్ట్ లు ,ఎన్జీవో లు ,రిటైర్డు ఉద్యోగులు , కళాకారులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు, తెలంగాణ ఆకాంక్షలను అందరూ గమనించాలి.ప్రాణాలు అర్పించి సాధించుకున్న తెలంగాణలో సంవత్సరాలు మరోక నియంతృత్వ వేధికకు మారిన పరిస్థితి ఏర్పడింది.మార్పు కోరుకుంటూ ప్రజలు ప్రజాస్వామిక తెలంగాణని ప్రజల పాలన తెచ్చుకున్నటువంటి వేడుకలు.ప్రతి తెలంగాణ బిడ్డ ఉత్సాహంగా జరుపుకోవాలి.అందరూ భాగస్వాములు కావాలి.తెలంగాణ కి ఒక గీతం ఉండాలని ఆనాడు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని రాష్ట్ర గీతంగా నిర్ణయించుకొని రేపు ఆవిష్కరించుకుంటున్నం.అమరవీరుల కుటుంబాలను సన్మానించుకుంటున్న సందర్భంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాడినటువంటి వారిని జ్ఞాపకం చేసుకుంటాం.రాబోయే భవిష్యత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏవిధంగా ఉండలో రేపటి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం.రాజకీయంగా విమర్శలకు వేదిక కాదు.అన్ని పార్టీలు వేడుకలు జరుపుకోవాలి ,అందరూ భాగస్వాములు కావాలి.ఆనాటి తెలంగాణ పార్లమెంట్ సభ్యులంగా సోనియా గాంధీ. తెలంగాణ ఇచ్చే విషయంలో ఒక అడుగు వెనక్కి వేసిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకపోయేది.ప్రతి తెలంగాణ పౌరుడు, ఏ రాజకీయ పార్టీ అయినా సోనియా గాంధీ పాత్ర తెలంగాణ ఏర్పాటును ప్రతి ఒక్కరూ కొనియడాల్సిందే.వారికి కృతజ్ఞతలు చెప్పేటువంటి బాధ్యత ప్రతి పౌరుడిది.పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇప్పుడు కాకపోతే మళ్ళీ ఎప్పుడు తెలంగాణ రాదని గళమెత్తి తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించాయి.ప్రస్తుత ప్రధానమంత్రి తెలంగాణ సమాజన్ని అవహేళన పరిచే విధంగా తెలంగాణ అమరులని కించపరిచే విధంగా తల్లిని చంపి బిడ్డను తెచ్చుకున్నారని అనే మాట ప్రతి తెలంగాణ బిడ్డగా స్పందించాలి .తెలంగాణ ఏర్పాటు లో సుష్మ స్వరాజ్ పాత్ర మరిచిపోము.కానీ ప్రధాని స్వయంగా తెలంగాణా ఏర్పాటును అవమనపరిస్తే ఉద్యమకారులుగా ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలి.రాబోయే కాలంలో తెలంగాణ అన్ని రంగాలుగా మరింత ముందుకు పోవాలి.గతంలో ఆత్మగౌరవం లేకుండా ఉండే.తెలంగాణ వేడుకలు రాష్ట్ర జన్మదినంగా అందరూ సంతోషంగా జరుపుకోవాలి.ప్రతి గ్రామాన తెలంగాణ రాష్ట్ర అవిర్భావా వేడుకలు జరుపుకోవాలి.మాజీ ముఖ్యమంత్రి అయినా వారిని కూడా గౌరవించాలని ఆహ్వానం పలికాము.అందరూ సంతోషంగా భాగస్వామ్యం కావాలి.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన ప్రదాత ఈ వేడుకలకు రమ్మని కోరినం.. ఆమె తప్పకుండా వస్తారు.ఎవరో చెబితే రాష్ట్ర చిహ్నాలు వాయిదా వేయలేం.. అందరం ఆహ్వానిస్తున్నాం.గతంలో పెట్టినప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకున్నారా ఎవరి సలహాలు అయినా తీసుకున్నారా.తెలంగాణ వాస్తావా పరిస్థితులు ,భౌగోళిక చరిత్ర ,అమరవీరులకు పై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.గతంలో మాట్లాడడానికి కూడా హక్కు లేకుండే గతంలో మాట్లాడే హక్కు కూడా లేకుండే వారు నిరసన తెలుపుకోవచ్చు.ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం నుండి పిల్లి శాపనార్థాలు పెడుతున్నారు.ప్రభుత్వం కూలిపోతుందని బీజేపీ బి.ఆర్ స్ కలిసి మాట్లాడుతున్నారు.ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు.ఉమ్మడి రాజధాని పై అధికారికంగా జరగాల్సినవి జరుగుతాయి.

సింగరేణి సీఎండీ బలరామ్ కు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు

సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూ కరణ

ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఐ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తరపున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు.ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు.ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు -2024ను" బహుకరించడం జరిగింది.అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్స్‌లెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజిఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి శ్రీ ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.